ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 20.07.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. విపక్షాల గందరగోళం మధ్య ఉభయ సభలు కొనసాగుతున్నాయి.

2. వర్షాలు, పార్లమెంట్ సమావేశాలు.. రెండు చురుగ్గా , ఫలప్రదంగా ఉంటే దేశ సంక్షేమానికి ఎంతో మేలు జరుగుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

3. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మూడు దేశాల పర్యటనలో భాగంగా ఈరోజు మోల్డోవా అధ్యక్షుడు మైయా సాందుతో ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు.

4. ఫిఫా ప్రపంచకప్ 2026 ఫైనల్‌లో స్పెయిన్ - డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాపై 1-0 తేడాతో విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది.

**LS - RS - MONSOON SESSION**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజే లోక్‌సభ, రాజ్యసభ రెండింటిలోనూ ప్రతిపక్షాల నిరసనల మధ్య గందరగోళం నెలకొంది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభం కాగానే, ఇటీవల కన్నుమూసిన ఆరుగురు మాజీ సభ్యులకు సభ నివాళులర్పించింది. వీరితో పాటు భారత్-ఖతార్ సంబంధాల బలోపేతానికి, ఆధునిక ఖతార్ నిర్మాణానికి కృషి చేసిన

ఆ దేశ మాజీ అమీర్ షేక్ హమద్ బిన్ ఖలీఫా అల్-థానీకి కూడా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నివాళులు అర్పించారు.
ఆ తర్వాత స్పీకర్ ప్రశ్నోత్తరాల సమయాన్ని ప్రారంభించబోగా, కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీలతో కూడిన ప్రతిపక్ష సభ్యులు నీట్ పరీక్ష పేపర్ లీకేజీ అంశాన్ని లేవనెత్తారు. సభ సజావుగా సాగేందుకు సహకరించాలని స్పీకర్ కోరినప్పటికీ, ప్రతిపక్షాల నిరసనలు కొనసాగడంతో లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది.

మరోవైపు రాజ్యసభలో కొత్తగా ఎన్నికైన , తిరిగి ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారంతో ఉదయం కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే నీట్ పరీక్ష పేపర్ లీక్ అంశాన్ని లేవనెత్తడానికి ప్రయత్నించారు. అయితే సభలో తీవ్ర గందరగోళం, నినాదాలు చెలరేగడంతో రాజ్యసభ ఛైర్మన్ సి. పి. రాధాకృష్ణన్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

NSD

**PM-PARLIAMENT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన వర్షాలు, పార్లమెంట్ సమావేశాలు.. రెండు కూడా చురుగ్గా, ఫలప్రదంగా ఉంటే దేశ సంక్షేమానికి ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గడిచిన నెల రోజుల్లో భారతదేశం సాధించిన అంతరిక్ష విజయాలు , ఒక ప్రైవేట్ స్టార్టప్ సాధించిన ఘనత , భారతీయ పౌరుడు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకోవడం వంటి విషయాలను ఆయన ప్రస్తావిస్తూ ఇవి దేశానికి ఎంతో గర్వకారణమని చెప్పారు.

**PM---MONSOON-SESSION**

దేశంలో సంస్కరణలు వేగంగా సాగుతున్నాయని చెబుతూ, ఇటీవల రాజస్థాన్‌లో భారీ ఆయిల్ రిఫైనరీ, దేశంలో మూడవ సెమీకండక్టర్ ప్లాంట్ , ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన ఇంజిన్ కలిగిన గ్రీన్ హైడ్రోజన్ రైలును జాతికి అంకితం చేసినట్లు ఆయన వివరించారు. ఈ

విజయాలన్నీ మన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, కార్మికుల ఉమ్మడి కృషితోనే సాధ్యమయ్యాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశంసించారు.

PM-REFORM

NSD

**MP - UCC BILL**

మధ్యప్రదేశ్ ప్రభుత్వం సమాన పౌర స్మృతి దిశగా ఒక కీలక నిర్ణయం తీసుకుంది. భోపాల్ సమీపంలోని, జగదీష్‌పూర్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో మధ్యప్రదేశ్ మంత్రివర్గం యూసీసీ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... యూసీసీ చట్టం అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు, అవకాశాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ బిల్లు పౌరుల ప్రాథమిక హక్కులను ఏమాత్రం ఉల్లంఘించదని స్పష్టం చేశారు. మంత్రివర్గం ఆమోదం పొందిన ఈ బిల్లును, ఈరోజు నుండి ప్రారంభం కానున్న రాష్ట్ర అసెంబ్లీ వర్షాకాల సమావేశాలలో ప్రవేశపెడతారు.

NSD

**PRESIDENT - MOLDOVA**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మూడు దేశాల పర్యటనలో భాగంగా ఈరోజు మోల్డోవా చేరుకుంటారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె మోల్డోవా అధ్యక్షుడు మైయా సాందుతో ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు. అలాగే మోల్డోవా పార్లమెంట్ అధ్యక్షుడు ఇగోర్ గ్రోసుతో పాటు మోల్డోవా-ఇండియా పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ సభ్యులతో సమావేశ మవుతారు. దీంతో పాటు అక్కడ జరిగే బిజినెస్ ఫోరమ్‌లో ప్రసంగించి, ప్రవాస భారతీయులతో సంభాషిస్తారు.

రేపు రాష్ట్రపతి ఉత్తర మాసిడోనియాకు వె ళతారు. అక్కడ ఆమె ఆ దేశ అధ్యక్షుడు గోర్డానా సిల్జనోవ్స్కాతో ద్వైపాక్షిక చర్చలు జరపడంతో పాటు , ప్రధానమంత్రి హ్రిస్టిజన్ మికోస్కీ ని కలుస్తారు. ఆ దేశ అసెంబ్లీలో ప్రసంగించడంతో పాటు ఇండియా-నార్త్ మాసిడోనియా బిజినెస్ ఫోరమ్‌లో కూడా పాల్గొంటారు.

పర్యటన చివరి దశలో గురువారం నాడు రాష్ట్రపతి రొమేనియా చేరుకుంటారు. రెండు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో రొమేనియా అధ్యక్షుడు నికుసర్ దాన్ , తాత్కాలిక ప్రధానమంత్రి ఇలీ బొలోజన్ , రొమేనియా-ఇండియా పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ సభ్యులతో సమావేశమవుతారు. తూర్పు ఐరోపా ప్రాంతంతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి భారతదేశం ఇస్తున్న ప్రాధాన్యతను ఈ పర్యటన ప్రతిబింబిస్తోందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

## INDIAN DIASPORA-US

అమెరికాలో చదువుకుంటున్న విదేశీ విద్యార్థులు , సందర్శకులపై విధించిన కొత్త నాలుగేళ్ల వీసా ఆంక్షల నిర్ణయాన్ని నిలిపివేయాలని భారతీయ డయాస్పోరా న్యాయవాద బృందం - అమెరికా కాంగ్రెస్, యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ - USCIS లను కోరింది. ఈ కొత్త నిబంధన వల్ల విద్యార్థులు తమ కోర్సు లేదా పరిశోధనల మధ్యలోనే దేశం విడిచి వెళ్లాల్సి వస్తుందని, దీనివల్ల అమెరికా తన పరిశోధన సామర్థ్యాన్ని , ఆవిష్కరణలను ఇతర దేశాలకు చేజేతులా అప్పగించినట్లు అవుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

విదేశీ విద్యార్థులు, సందర్శకులు, జర్నలిస్టుల వీసాలకు సంబంధించి అమెరికా నిబంధనలను కఠినతరం చేసిన కొద్ది రోజులకే ఈ ప్రకటన వెలువడింది. గతంలో ఉన్న నిబంధనల ప్రకారం ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా వారు ఎంతకాలమైనా అమెరికాలో ఉండేందుకు అనుమతి ఉండేది. వీసా ఆందోళనల కారణంగా 2025 నాటికే అంతర్జాతీయ విద్యార్థుల కొత్త అడ్మిషన్లు 17 శాతం మేర పడిపోయాయని, ఇది కరోనా మహమ్మారి తర్వాత నమోదైన అత్యంత భారీ క్షీణత అని FIIDS పేర్కొంది.

NSD

## IMD-WEATHER

హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఈరోజు అక్కడక్కడా అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ భారత వాతావరణ శాఖ 'రెడ్ అలర్ట్ ' జారీ చేసింది.

రాబోయే రెండు రోజుల్లో ఢిల్లీ , హర్యానా, చండీగఢ్, పంజాబ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఈశాన్య భారతదేశంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని IMD పేర్కొంది. దీంతో పాటు ఈరోజు కర్ణాటక, రాయలసీమ, తెలంగాణ, రాజస్థాన్, విదర్భ, అండమాన్ నికోబార్ దీవులలో ఉరుములు , మెరుపులతో కూడిన వర్షాలు, బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

NSD

**FIFA WORLD CUP**

ఫిఫా ప్రపంచకప్ 2026 ఫైనల్‌లో స్పెయిన్ జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాపై 1-0 తేడాతో విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. న్యూయార్క్ న్యూజెర్సీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో, ఎక్స్‌ట్రా టైమ్ 106వ నిమిషంలో స్పెయిన్ సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ ఫెర్రాన్ టోర్రెస్ అందించిన ఏకైక గోల్‌తో ఆ జట్టు విజయాన్ని అందుకుంది. 2010లో మొదటిసారి ట్రోఫీని గెలిచిన స్పెయిన్‌కు ఇది రెండో టైటిల్ కావడం విశేషం. మరోవైపు, ఈ టోర్నమెంట్‌లో అత్యధిక గోల్స్ చేసిన ఫ్రాన్స్ స్ట్రైకర్ కిలియన్ ఎంబాపె ప్రతిష్టాత్మక 'గోల్డెన్ బూట్' అవార్డును కైవసం చేసుకున్నారు.

NSD

**NEELAM:JATIN DPP 20.07.2026**

**LS - RS - MONSOON SESSION**

The Monsoon session of Parliament began today. When the Lok Sabha met at 11 AM, the House paid tributes to six of its former members who passed away recently. They were Nadendla Bhaskara Rao, Omwati Devi, Sudhangshu Seal, Major

General Bhuwan Chandra Khanduri (Retired), K. P. Dhanapalan and Pyare Lal Sankhwar. The House also paid tributes to Father Amir of Qatar Sheikh Hamad bin Khalifa Al-Thani. Lok Sabha Speaker Om Birla said that Sheikh Hamad bin Khalifa Al-Thani played a significant role in fostering India-Qatar relations. Mr Birla said, Father Amir of Qatar served as the Amir of Qatar for 18 years and laid the foundation of modern Qatar.

**(BYTE - OM BIRLA)**

When the Speaker tried to take up the Question Hour, the opposition members including from Congress and Samajwadi Party, raised the issue of

paper leak of NEET examination. Mr Birla urged the opposition to cooperate in running the House and maintain decorum, but the opposition members continued their protest, which led to adjournment of the Lok Sabha till 12 noon. In the Rajya Sabha the proceedings began with the oath of the newly elected and re-elected Members. Dr Mukeshbhai Rathwa, Mahesh Kewat, Dr Satish Poonia, Prakash Chik Baraik, Sushmita Dev, Sukhendu Sekhar Ray of BJP, Pawan Khera of Congress, James Sangma of National People's Party and K. Laltluangkima of Zoram People's Movement today took oath as Members of the Upper House of Parliament. Later the House paid tributes to its former Members Balbir K. Punj, Swapan Sadhan Bose, Rangasayee Ramakrishna and H.Hanumanthappa who passed away during the inter-session. Leader of the opposition Mallikarjun Kharge tried to raise the issue of NEET examination paper leak. However due to uproar, Rajya Sabha Chairman C P Radhakrishnan adjourned the House till 12 noon.

**<><><>DIPENDRA/ANUPAM/1155 HRS**

**PM-PARLIAMENT**

Prime Minister Narendra Modi has said that be it the monsoon or the monsoon session, if both are proactive, they prove to be highly productive. Speaking to the media before beginning of the Monsoon Session of Parliament, he said, when both are productive, it leads to the welfare of the nation and the well-being of all living beings. The Prime Minister expressed hope that the monsoon remains both proactive and productive and the monsoon session also proves to be productive. He said that India's global profile is gaining universal recognition and acceptance. Mr Modi said, it is a powerful message that the potential and aspirations of the country's youth are as boundless as space itself. He said, in just one month, the nation has achieved numerous milestones, a series of accomplishments that fill every citizen with pride. The Prime Minister said, be it on the national stage, the international arena, or now, even in space, these have truly been moments of pride for India. He said, just before the monsoon session last year, an Indian citizen reached the International Space Station and just the other day, a young Indian startup achieved a monumental feat. Mr Modi said, few countries in the world have witnessed such private enterprise and India's youth have embarked on a new journey into space. He said, it is a tremendous success.

Mr Modi said, the entire world is concerned about the persistent threat of war in various regions. He said, the conflict in West Asia posed a major crisis for countries like India that rely on others for energy. The Prime Minister said, numerous obstacles and crises arose regarding petrol, diesel, LPG, fertilisers, and chemicals. He said, despite this, India maintained a growth rate of 7.7 per cent, emerging as the fastest-growing major economy in the world. Mr Modi said, this reflects India's inherent strength and offers a glimpse of the enthusiasm and zeal with which the nation aspires to scale new heights. He said, it is against this backdrop that the Monsoon Session is commencing, the country has gathered momentum and the spirit of Parliament infuses fresh energy into that pace.

The Prime Minister said, it is the result of the country boarding the Reform Express that India's youth are able to show such great courage and achieve success. He said, recently, a massive oil refinery was dedicated to the nation in Rajasthan. Mr Modi said, just a few weeks ago, a semiconductor plant, the third one, was dedicated to the country. He said, recently green hydrogen-powered train was dedicated to the citizens and very few countries in the world possess this facility. The Prime Minister said, the hydrogen train that India has introduced features the most powerful engine and is the longest of its kind. He said, this achievement is a testament to the dedication of India's scientists, engineers, innovators, entrepreneurs, and workers, all of whom are living and working with a shared goal for the nation.

**<><><>ANUPAM/AKSHIT/DIPENDRA/1050 HRS**

**SHUKLA MP-II 20.07.2026**

**PRESIDENT - MOLDOVA**

President Droupadi Murmu will hold delegation level talks with her Moldavan counterpart Maia Sandu in Chisinau today. President Murmu will also meet the President of the Parliament of Moldova, Igor Grosu and will interact with members of the Moldova-India Parliamentary Friendship Group. Further, the President will address a Business Forum and interact with the members of the Indian Community. This is the first ever visit by an Indian President to Moldova. President is on a three-nation state visit to Moldova, North Macedonia, and Romania.

After concluding her visit to Molodova, the President in the second leg of her visit, will reach North Macedonia tomorrow. This will also be the first ever visit by an Indian President to North Macedonia. During the visit, the President will hold bilateral talks with her counterpart Gordana Siljanovska-Davkova, and also meet the Prime Minister Hristijan Mickoski, and the President of the Assembly. The President is also scheduled to address the Assembly of North Macedonia. Further, the President will address India-North Macedonia Business Forum.

On the Final leg of her visit, President Murmu will reach Romania on Thursday. During her the two-day visit to Romania, the President will meet Romanian President Nicușor Dan, interim Prime Minister Ilie Bolojan, President of the Senate Mircea Abrudean, and President of the Chamber of Deputies Sorin Grindeanu. She is also scheduled to meet the members of the Romania-India Parliamentary Friendship Group. Later, President Murmu will address India-Romania Business Forum and have interactions with the members of the Indian community.

External Affairs Ministry said that the State Visit to three countries by President Murmu, reflects India's commitment of strengthening its bilateral ties with these countries along with engagement with the wider Eastern European region.

**<<<>>> SUBHASHREE MAHAPATRA/MOLDOVA/MAIL/0741**

**SHUKLA MP-II 20.07.2026**
**INDIAN DIASPORA-US**

An Indian diaspora advocacy group has urged US Congress and the US Citizenship and Immigration Services (USCIS) to halt the implementation of the new four-year cap on visa restrictions for students and exchange visitors. Chief of Policy and Strategy at the Foundation for India and Indian Diaspora Studies (FIIDS), Khanderao Kand said this is a self-inflicted wound on US competitiveness. Students will be forced out mid-program or mid-research, labs will lose critical talent and America will hand its innovation pipeline to competitors,she added.

The statement comes days after the US tightened the rules governing visas for foreign students, exchange visitors and journalists, ending the old regime that allowed them to stay in the country indefinitely without government oversight. The FIIDS urged the administration to delay

implementation, protect students, and safeguard US research and innovation. The FIIDS said new international student enrollments already fell 17 per cent in Fall 2025, the steepest drop since the pandemic, with 96 per cent of institutions citing visa concerns. Total international enrollment is near 1.2 million, contributing roughly 55 billion US Dollars annually to the US economy.

**BIMAL/PTI/ 0756**

Madhya Pradesh cabinet has approved the Uniform Civil Code (UCC) Bill during a special meeting held at Jagdishpur, a historic town near Bhopal. Addressing a press conference, Chief Minister Mohan Yadav said that the UCC will provide equal opportunities and rights to all communities, and this law is a major step in that direction. He said the UCC Bill does not violate the fundamental rights of the citizens. The Bill will now be tabled in the Monsoon Session of State Assembly beginning today.

The Indian Embassy in Tehran has issued a revised advisory for Indian nationals in view of recent increase in levels of instability and conflict in Iran. It has advised Indian nationals intending to travel to Iran for any purpose to postpone travel for the time being, until the security environment improves. It said, Indians already in Iran should consider temporarily exiting Iran, using available flight options.

Spain beat defending champions Argentina 1-0 in extra time to become FIFA World Cup 2026 champions. Spain substitute Ferran Torres scored in the 106th minute to give his team a 1-0 win over Argentina in the final at New York New Jersey Stadium last night. The victory secured Spain's second men's FIFA World Cup title and their first since lifting the trophy in 2010.  French striker Kylian Mbappé gets Golden Boots award in FIFA, World Cup 2026.